అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: రాష్ట్రంలో పేదవారి ముఖాల్లో చిరునవ్వులు వెలగాలనే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని బాణాం పంచాయతీలోని పాపరాజుపేట, తానెం, మల్లేషుపేటల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడ ఎంతో ఆనందంగా ఉందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, నాయకులు పెద్దింటి వెంకటరవిబాబు, వడగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు..

నియోజకవర్గంలోపి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే జల్‌జీవన్ మిషన్ పథకం ఉద్దేశమని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని తానెం గ్రామంలో సుమారు రూ.53 లక్షల అంచనాల తాగునీటి కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

‘జగనన్న సురక్ష’తో లబ్ధిదారుల్లో సంతోషం



పాతపట్నం: బడ్డుమర్రిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: చింతలపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం

సారవకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప విజన్ ఉన్న నాయకుడని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని సారవకోట, గొర్రిబంద సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 11 రకాల ధ్రువ పత్రాలు ఒకటి, రెండ్రోజుల్లోనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పాతపట్నం/హిరమండలం/మెళియాపుట్టి: ప్రజా సమస్యలు పరిష్కరమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం మండలంలోని బడ్డుమర్రి గ్రామ సచివాలయంలో, హిరమండలం మండలంలోని కల్లట, చొర్లంగి సచివాలయాల పరిధిలో, మెళియాపుట్టి మండలం గోకర్ణపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.

ఆమదాలవలస రూరల్: జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం అన్నారు. మండలంలో చింతలపేట గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

బూర్జ: ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేరుగా పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మండలంలోని అప్పలపేటలో ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు ఆధ్వర్యంలో, బూర్జలో తహసీల్దార్ ఎస్.రమణారావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు.

సంక్షిప్తంగా..

విద్యారంగానికి పెద్దపీట

మెళియాపుట్టి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేశారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గొప్పిలి ఉన్నత పాఠశాలలో అమ్మ ఒడి కార్యక్రమం గురువారం నిర్వంచారు. నమూనా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 22,411 మంది తల్లులకు రూ.33.63 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. పాఠశాలలో ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌ను ప్రారంభించారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉదయ్ కుమార్, సర్పంచ్ జయసుధ, ఎంపీడీఓ చంద్రకుమారి, ఎంఈఓ దేవేంద్రరావు, ఎంపీటీసీ కొల్లాన ఇందిర తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాల అందజేత..

పాతపట్నం: మెళియాపుట్టి మండలంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు అంగన్‌వాడీ సహాయకులను అధికారులు నియమించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మినీ అంగన్‌వాడీ కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకులుగా నియామకమైన వారికి పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విలువలే గుర్తింపునిస్తాయి

పోలాకి: సమాజంలో విలువలతో కూడిన జీవనం, బాధ్యతాయుతమైన ప్రవర్తనతోనే గుర్తింపు వస్తుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం తలసముద్రం సర్పంచ్ భావన శ్రీనివాసరావు సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. శ్రీనివాసరావు మృతితో ఆప్తున్ని కోల్పోయానన్నారు. ఆ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ తరపున, ధర్మాన కుటుంబం తరపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు భావన వైకుంఠరావు పాల్గొన్నారు.

పరామర్శ..

సారవకోట: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బాడాన అప్పారావు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గురువారం పరామర్శించారు. సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, సాగిపల్లి దండాశి, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, జేఏసీ కన్వీనర్ నక్క తులసీదాస్, పాలెల్లి తేజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

బూర్జ: జగనన్న కాలనీల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ ఆధ్వర్యంలో మండల హౌసింగ్ సిబ్బందితో గురువారం సమావేశంచారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినవారికి వెంటనే బిల్లులు అందుతున్నాయన్నారు.

నేడు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పుట్టినరోజు

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పుట్టినరోజు వేడుకలు నరసన్నపేటలో శుక్రవారం నిర్వహించనున్నామని ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు గురువారం తెలిపారు. ఉదయం 9 గంటలకు సత్యవరం కూడలికి ఎమ్మెల్యే చేరుకుంటారని, అక్కడ నుంచి బైక్ ర్యాలీతో కంబకాయ కూడలి వరకు వస్తారన్నారు. మధ్యలో అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పిస్తారని తెలిపారు. కంబకాయ కూడలి నుంచి పార్టీ కార్యాలయం వద్ద సభా వేదికకు చేరకుంటారన్నారు. 10.30 గంటలకు సభ ప్రారంభం అవుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

హోటల్లో అగ్నిప్రమాదం

మెళియాపుట్టి: మండల కేంద్రంలో ఉన్న ఓ భోజన హోటల్‌లో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవింది. కొసమాల గ్రామానికి చెందిన సోనాపురం రవి అనే వ్యక్తి బిర్యానీ పాయింట్, భోజన హోటల్ నిర్వహిస్తున్నారు. అధికారులు న్యాయం చేయాలని విన్నవించారు.